క్లుప్తంగా

రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విప్లవ రైతు సంఘం నాయకులు

నల్లగొండ టౌన్: ఎన్నికల ముందు ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని విప్లవ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నర్సింహ డిమాండ్ చేశారు. సోమవారం సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. రైతులకు షరతులు లేకుండా రుణాలన్నింటినీ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వృద్ధాప్య పెన్షన్లు పెంచాలని, కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు లింగారెడ్డి, సత్తయ్య, మారయ్య, వెంకటేశ్వర్లు, సుగునమ్మ, ఎడ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు 42శాతానికి పెంచాలి

మర్రిగూడ: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచి అమలు చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చెరుకు లింగంగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, లేనట్లయితే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామన్నారు.

అల్పాహారం పంపిణీ



ఆస్పత్రిలో అల్పాహారాన్ని అందజేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

నకిరేకల్ : నకిరేకల్‌లోని ఏరియా ఆస్పత్రిలో సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు. వంద మంది పేషెంట్లకు, సిబ్బందికి పంపిణీ చేశారు. అనంతరం తాటికల్ వృద్ధాశ్రమంలో గోనె వెంకటేశ్వరావు, సునీల్‌రావు కుటుంబసభ్యులు భోజనం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ క్లబ్ అధ్యక్షుడు బి.ప్రకాష్‌రావు, చాటర్ ప్రెసిడెంట్ కందాల పాపిరెడ్డి, డాక్టర్ వీరబ్రహ్మం, సూర్యకుమార్, ఎన్.రాంమోహన్‌రావు, గుండ్లపల్లి నారాయణ, రమేష్, సత్యనారయణ, వెంకటేశ్వర్లు కృష్ణమూర్తి, రమాదేవి, రఘునమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి

చండూరు : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు పిన్నింటి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన చండూరులో విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని యువత ఆదర్శంగా తీసుకొని దేశం అభివృద్ధికి పని చేయాలన్నారు.

దుండగులను శిక్షించాలని ఆందోళన



గుండ్రాంపల్లిలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

చిట్యాల: పోచంపల్లి మండలంలోని బీమనపల్లి గ్రామంలో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ బీఆర్.అంబేద్కర్ మెమోరియల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బుస్సు మధుసూదన్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో బుస్సు శ్రీకాంత్, జిల్లా వెంకటేష్, బుస్సు వరప్రసాద్, కాసర్ల రాజు, రత్నం వెంకట్, దుబ్బ విగ్నేష్, రెడపాక నర్సింహ, రవి, సురేష్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మునుగోడు: మండలంలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన పాలకూరి రాములు(60) ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందాడు. అతడి అంత్యక్రియల నిమిత్తం ఆ గ్రామ కాంగ్రెస్ నాయకులు చందాలు వేసుకొని రూ.10వేలను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. సోమవారం ఆయన మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు తాటికొండ సైదులు, పాలకూరి యాదయ్య గౌడ్, అంజయ్య, రవితేజ, శిరస్సు మల్లయ్య, కొంపల్లి శ్రీను పాల్గొన్నారు.

గణపయ్యా.. మునగవేమయ్యా..



జిల్లా కేంద్రంలో నవరాత్రులు పూజలందుకున్న గణనాథులను ఈ నెల 16న మున్సిపాలిటీ పరిధిలోని వల్లభరావు చెరువులో నిమజ్జనం చేశారు. రూ. లక్షలు వెచ్చించి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో భారీ క్రేన్లు, గజ ఈత గాళ్లను పెట్టి నిమజ్జన ఏర్పాట్లు చేశారు. వారం రోజులైనా ఇంకా కొన్ని విగ్రహాలు మునగక నీటిపై తేలియాడుతుండ దంతో గణపయ్యా.. ఇంకా మునగవేమయ్యా అని స్థానికులు చర్చించుకుంటున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ







లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జాతీయ కార్మిక సంఘాలు ప్రజా సంఘాల పిలుపు మేరకు నల్లగొండలోని సుభాష్ విగ్రహం వద్ద నల్లజెండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తుందని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎం.డి.సలీం, దండంపల్లి సత్తయ్య, శంకర్, మాండ్ర శ్రీనివాస్, రావుల రవికుమార్, సెనగోని మహేష్, మన్నె శంకర్, యాదగిరిరెడ్డి, రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

లేబర్ కోడ్ ప్రతుల దహనం

తిప్పర్తి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ బీమగాని గణేష్ డిమాండ్ చేశారు.ఆయన సోమవారం మండల కేంద్రంలో కార్మిక వ్యతిరేక చట్టాలు నాలుగు లేబర్ కోడ్ పత్రాలను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు నన్నూరి వెంకటరమణారెడ్డి, మన్నెం భిక్షం,మంత్రాల మంగమ్మ, ఆకిటి లింగయ్య, సీతారాంరెడ్డి, పాకల శశిధర్, వెంకన్న, లతీఫ్,రవి తదితరులు పాల్గొన్నారు.

నీటిని విడుదల చేయాలని వినతి

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి పెద్ద చెరువులోని నీటిని అలుగు ద్వారా చిన్నకాపర్తి చెరువులోకి విడుదల చేయాలని కోరుతూ సోమవారం కలెక్టర్ నారాయణరెడ్డికి ఆ గ్రామ రైతులు, వివిధ పార్టీల నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు కోనేటి రాములు, రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య, రుద్రారపు బిక్షం,లోడే విష్ణుమూర్తి, బోయపల్లి వెంకన్న, రుద్రారపు లక్ష్మయ్య, గంగాపురం భాస్కర్, పోలిమేర నర్సింహ, పెరిక సైదులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

తిప్పర్తి: మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్రానికి వెళ్లకుండా ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో కలెక్టర్ ప్రతి సోమవారం మండల కేంద్రాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి సమస్య అయిన ప్రజావాణిలో దరఖాస్తు చేసుకొని పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ జానయ్య, డా.ప్రదీప్ బాబు, ఏఓ సన్నిరాజు, ఏఈఓలు రమ్య, శ్రీనివాస్, శ్రీదేవి పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



మర్రిగూడలో నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు

మర్రిగూడ : దేశ వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. సోమవారం స్థానిక మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి ఆయన మాట్లాడారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకుగాను నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనట్లయితే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రంగినేని చంద్రకళ, గంట మంజుల, లెంకలపల్లి పాషా, మాదగోని యమున, లలిత, మహేష్ అనిత, కలమ్మ, రోజా, వెంకటమ్మ, విజయమ్మ, మంజుల, యాదయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

అధిక ఫీజులను నియంత్రించాలని వినతి

నల్లగొండటౌన్: అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ధర్మ స్టూడెంట్ యూనియన్ (డీఎస్‌యూ) ఆధ్వర్యంలో సోమవారం డీఈఓ భిక్షపతికి వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ యాజమాన్యలు ఫీజుల దోపిడీకి పాల్ప డుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పెరిక సురేష్, సుభాష్, మహేష్, కిరణ్, గురువీర్, దిలీప్, దిలీప్ పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి



చండూరు చౌరస్తాలో లేబర్ కోడ్ పత్రాలను దహనం చేస్తున్న కార్మికులు

చండూరు : సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ మండల మండల నాయకుడు జెర్రిపోతుల ధనంజయ గౌడ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ల పత్రాలను దహనం చేసి, నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. కార్యక్రమంలో సీఐటీయూ మోగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య,కత్తుల సైదులు, నల్లగంటి లింగస్వామి, కష్ణయ్య, పిట్టల చిన్న వెంకన్న, అంజయ్య, బొమ్మర గొని సుమన్, బొమ్మరగొని అంజయ్య, బొమ్మర గోని గిరి, జే.కుమార్, పిట్టల అంజి,ధనయ్య,రమేష్, నాగరాజు, పెద్ద వెంకన్న, గండూరి వెంకన్న, బక్కమ్మ, చంద్రమ్మ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నల్లగొండ టౌన్: పట్టణంలోని 14వ వార్డు న్యూ వీటీ కాలనీలో రూ.5లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను వార్డు కౌన్సిలర్ రావిరాల పూజిత వెంకటేశ్వర్లు, కాలనీ వాసులు నకిరెకంటి కాశయ్య గౌడ్, నూకల జైపాల్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, పసుపులేటి సుబ్బారావు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి



పోటీని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ ఉపేందర్

రామగిరి(నల్లగొండ): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యూత్ ఫీస్ట్ రెడ్ రన్ 2024లో భాగంగా జిల్లా స్థాయి 5కె మారథాన్ పోటీలను సోమవారం నల్లగొండ ఎన్జీ కళాశాల మైదానంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఉపేందర్ జెండా ఊపి ప్రారంభించారు. పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేశారు. ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి పసుపుల మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పరంగి రవి కుమార్, డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ ప్రసన్న కుమార్, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ బి.నాగరాజు, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ గంజి భాగ్యలక్ష్మి , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ వెంకటరెడ్డి, ఎన్. కోటయ్య, అనిల్ కుమార్ బొజ్జ,ఎమ్. సావిత్రి, తెలుగు ఇంఛార్జీ డాక్టర్ వెల్దండి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

క్షమాపణ చెప్పాలి

నల్లగొండ టూటౌన్ : రిజర్వేషన్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగిలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింత ముత్యాల్ రావు, రాష్ట్ర కార్యదర్శి పోతెపాక సాంబయ్య డిమాండ్ చేశారు. బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ పట్టణంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాహుల్ వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేశారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు మార్చే ప్రమాదం ఉందన్నారు. రిజర్వేషన్లపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీరెల్లి చంద్రశేఖర్, అన్నెపర్తి యాదగిరి, మాస శ్రీను, చింత శివరామకృష్ణ, రాందాస్, రావెళ్ల కాశమ్మ, మిర్యాల వెంకటేశం, గడ్డం మహేష్ సుధారాణి, నీరజ, భవాని, సాయి పాల్గొన్నారు.

రుణ మాఫీ చేయాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

నల్లగొండ టౌన్: పంట రుణాలను రూ.2 లక్షల వరకు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ మండలం నర్సింగ్‌భట్ల, చెన్నుగూడెం గ్రామాలకు చెందిన రైతులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతుల రుణాలను పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. సగం మంది రైతులకు కూడా రుణాలు మాఫీ కాక ఆందోళన చెందుతున్నారన్నారు. కార్యక్రమంలో నర్సింగ్‌భట్ల మాజీ సర్పంచ్ ముక్కమల్ల యాదయ్య, దోటి అంజయ్య, డి. శంకర్‌గౌడ్, ఎ. అంజయ్య, జి. నర్సింహ, లింగస్వామి, రమేష్, సతీష్, యాదయ్య, పూలమ్మ, శంకరమ్మ, కవిత, అండాలు తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడికి మాతృవియోగం

నల్లగొండ: డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సోమయ్య తల్లి మునగాల రాములమ్మ సోమవారం మృతిచెందారు. కొన్ని రోజులుగా ఆమె శ్వాస కోసం వ్యాధితో ఇబ్బందులు పడుతూ సోమవారం మధ్యాహ్నం కన్నుమూశారు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని మంగళవారం నల్లగొండ మెడికల్ కళాశాలకు అప్పగించనున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

కట్టంగూర్ : మండలంలోని పామనగుండ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బీమనబోయిన కోటిలింగం, కొప్పు నాగేష్, బొందు రాజు, కొప్పు మధు, ప్రవీణ్, కార్యక్రమంలో గడుసు శంకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కొరివి యాదగిరి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్ తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మర్రిగూడ: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని సెయింట్ మేరీ పాఠశాల ప్రిన్సిపాల్ జంగిడి ఝాన్సీ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని సెయింట్ మేరీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్‌యార్డులో కాంటాల పరిశీలన



కాంటాలను పరిశీలిస్తున్న కార్యదర్శి చీనానాయక్

శాలిగౌరారం: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డు గోదాములో భద్రపరిచిన కాంటాలను(తూకం మిషన్లు) మార్కెట్ కార్యదర్శి చీనానాయక్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌యార్డు పరిధిలో ప్రస్తుతం 130 తూకం మిషన్లు(కాంటాలు), 18 ధాన్యం శుద్ధి యంత్రాలు, 22 తేమ మిషన్లు ఉన్నాయని తెలిపారు. వాటిలో 30 కాంటాలు, మూడు ధాన్యం శుద్ధియంత్రాలు రిపేరులో ఉన్నాయని, సంబంధిత టెక్నీషియన్లతో రిపేర్లు చేయించి యంత్రాలన్నింటినీ వినియోగంలోకి తెచ్చి సిద్ధంగా ఉంచుతామన్నారు. ఆయనవెంట మార్కెట్‌యార్డు సిబ్బంది ఉన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ.57కోట్లు

- మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మునుగోడు: నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ.57కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు లేకుండా వెంటనే అధికారులు చొరవ చూపాలని ఆయన కోరారు. సోమవారం ఆయన హైదరాబాద్‌లోని తన నివాసంలో విద్యుత్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. నిధులతో వెంటనే అత్యవసర పనులు ప్రారంభించాలన్నారు. మున్ముందు మరికొన్ని నిధులు మంజూరు చేయించి రాష్ట్రంలో మునుగోడును విద్యుత్ సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో యాదాద్రి భువనగిరి ఎస్ఈ సుధీర్ కుమార్, చౌటుప్పల్ డీఈ విజయ భాస్కర్ రెడ్డి, చౌటుప్పల్ మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మర్రిగూడ: నియోజకవర్గంలోని ప్రతి సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కాంగ్రెస్ మండల నాయకులతో సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, కొట్టాల మాజీ సర్పంచ్ గంట కవితయాదయ్య ఉన్నారు.

పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం



మాట్లాడుతున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

మర్రిగూడ: పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తిరగండ్లపల్లి, తమ్మడలపల్లి గ్రామాల్లో పార్టీ గ్రామశాఖ మహాసభలు నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. పాలకులు ప్రజల సమస్యలను గాలికి వదిలేశారన్నారు. రైతులు, కూలీల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. శివన్నగూడ, లక్ష్మణపురం రిజర్వాయర్లకు డీపీఆర్ ఆమోదించకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం వెంటనే డీపీఆర్‌ను ఆమోదించి ప్రాజెక్టును పూర్తి చేసి సాగు, తాగునీరు అందించాలన్నారు. లేనిపక్షంలో ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి ప్రభుత్వం మెడలు వంచుతారన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున, మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, చల్లా ముత్యాలు, నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, మైల సత్తయ్య, కాగు వెంకటయ్య, వెంకటేష్, దామెర లక్ష్మీ, సిరసవాడ ఎలయ్య, నీలకంఠం లక్ష్మమ్మ పాల్గొన్నారు.

పోషకాహారంతోనే రక్తహీనత దూరం



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి

మర్రిగూడ: క్రమం తప్పకుండా కిశోర బాలికలు పోషకాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతకు గురికాకుండా ఉంటారని దేవరకొండ డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి అన్నారు. సోమవారం పోషణమాసం సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్, మోడల్ స్కూల్‌లోని సుమారు వంద మంది కిశోర బాలికలకు వైద్య సిబ్బంది రక్తహీనత క్యాంపు నిర్వహించి హెచ్‌బీ టెస్టులు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలికలే రేపటి తల్లులు అని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిని పాలు, గుడ్లు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు వంటి వాటిని ఆహారంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బక్క శ్రీనివాసులు ఎంపీడీఓ జి.చినమునయ్య, వైద్యులు దీపక్, ప్రిన్సిపల్ ఎస్.శివస్వరూపరాణి, సూపర్‌వైజర్లు ముమ్మడి యశోద, శ్రీలత పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

మర్రిగూడ: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి షరతులు లేకుండా రాష్ట్రంలోని రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం రైతులందరికీ ఒకే విడతలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి విస్మరించిందన్నారు. అధికారంలోకి రాగానే లేనిపోని కొర్రీలు పెట్టి కొంతమందికే రుణమాఫీ చేసి అనేక మంది రైతులను ఇబ్బందులకు గురి చేసిందన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి భిక్షంరెడ్డి, ఎరుకలి నిరంజన్, బూడిద సురేష్ ఆకుల రఘుమయ్య, బుర్ర శేఖర్, అయితగోని వెంకటయ్య, కొండ్రెడ్డి గిరి, ఎరుకలి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా కృష్ణమూర్తి



ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న సంఘం నాయకులు

నకిరేకల్: పద్మశాలీ సంఘం నకిరేకల్ పట్టణ అధ్యక్షుడిగా మూడుదుడ్ల కృష్ణమూర్తి ఎన్నికయ్యారు. సోమవారం నకిరేకల్ పట్టణంలోని సంఘం భవనంలో నిర్వహించిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పొట్ట బత్తుల సత్యనారాయణ, అఖిల భారత పద్మశాలీ సంఘం ఉపాధ్యక్షుడు రాపోలు దత్త గణేష్‌ల సమక్షంలో పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా సాముల గౌరయ్య, చిట్టిప్రోలు శివ లింగం, ప్రధాన కార్యదర్శిగా బోనగిరి యాదగిరి, సహాయ కార్యదర్శిగా గడ్డం ఉపేందర్, కోశాధికారిగా అలువాల నరేందర్, కార్యవర్గ సభ్యులుగా మిర్యాల నర్సయ్య, ముశం శ్రవణ్‌కుమార్, రావిరాల నర్సింహ, పెండెం గణేష్, సంగిశెట్టి తిరుమలేష్,పెండెం యాదగిరి, చిట్టిప్రోలు శ్రీరంగం, సుంకి యాదగిరి, ముదుదుడ్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులతో సంఘం జిల్లా అధ్యక్షుడు తదితరులు ప్రమాణ స్వీకారం చేయించారు.

సంక్షిప్త సమాచారం

సభను విజయవంతం చేయాలి

నల్లగొండ: హైదరాబాద్ సమీపంలోని పటాన్‌చెర్వులో మంగళవారం నిర్వహించనున్న రేషన్ డీలర్ల బహిరంగ సభను విజయవంతం చేయాలని రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. సభకు మంత్రులు దామోదర రాజనర్సింహ, నలమాదఉత్తమ్ కుమార్‌రెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లు హాజరు కావాలని ఆయన కోరారు.

పోషకాహారంపై అవగాహన

నల్లగొండ రూరల్: మండలంలోని అన్నెపర్తి ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్లలో సోమవారం కామినేని మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు మారుతిశర్మ, దేవకుమారి, అశోక్ దేవ్, మోహిత్, కీర్తిరెడ్డి, యామిని, శ్రీనిజ, ఓం ప్రకాష్, బద్దం నగేష్, రమేష్, కళింగాచార్య పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

మునుగోడు: మండలంలోని పులిపలుపుల గ్రామ ఎక్స్‌రోడ్డు నుంచి బీరేల్లిగూడెం వరకు 1.40కోట్లతో చేపట్టనున్న 1.6 కిలో మీటర్ల బీటీ రోడ్డు పనులను సోమవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలగొని సత్యం గౌడ్, జిల్లా నాయకుడు నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, నారాయణ, పాల్వాయి చెన్నారెడ్డి, మిర్యాల వెంకన్న, గోవర్ధన్ రెడ్డి, రఫీక్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు వైద్య పరీక్షలు

చిట్యాల: పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌లో చదువుతున్న విద్యార్థినులకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సోమవారం చిట్యాల పీహెచ్‌సీ వైద్యాధికారి సత్యనరేష్ రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ రక్తహీనత లోపం ఉన్న విద్యార్థినులు తీసుకోవాల్సిన పోషకాహారాలను వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ఏసీడీపీఓ వెంకటమ్మ, సూపర్‌వైజర్ రోజ, సీహెచ్ఓ నర్సింగరావు, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరమణ, అపర్ణ, అరుణ, శోభారాణి, జ్యోతి, సైదమ్మ, గీత, హంసమ్మ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నల్లగొండ టౌన్: చేతి వృత్తిదారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ కోరారు. సోమవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్నిరకాల చేతి వృత్తుల వారికి సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో శంకరయ్య చెరుకు పెద్దులు, సాగర్ల మల్లేష్ పాల్గొన్నారు.